# సామెతలు

వాడుకలో ఎన్నో ఎన్నెన్నో సామెతలు వివిధ మాండలికాలలో వెలువడుతునే ఉన్నాయి. వెలువడతాయి కూడా! వివిధ పాత సామెతలకు క్రొత్త రూపాలు వెలువడుతున్నాయి. ఉదాహరణకు 'పిట్టపోరూ పిట్టపోరూ పిల్లి తీర్చినట్లు' అనేదానిని 'ఇండియా పాకిస్తాన్ పోరు అమెరికా తీరుస్తుందా?' అని రూపాంతరము చెందినది. అలాగే ఓ ఆసామి వాళ్ళ గ్రామ కరణము కనపడగా "రామనాధంగారూ! మీ కోర్టు కేసు వాదించిన లాయరు గారి అసమర్ధత వల్ల మీ పొలము దాయాదుల పాలయ్యిందని విన్నాను. చాలా బాధ పడ్డాను." అన్నాడు. అప్పుడు రామనాధంగారు "బాధ పడడము దేనికి? 'అగ్రహారము పోతే పోయింది గాని, చట్టము మొత్తమూ తెలిసివచ్చింది'." అన్నారట. సరే ఈసారి మరికొన్ని సామెతలు చూడండి.

తింటే గారెలు తినాలి, వింటే భారతం వినాలి.
పిట్టపోరూ పిట్టపోరూ పిల్లి తీర్చినట్లు.
మెడలో రుద్రాక్షలు, మదిలో మదిరాక్షులు.
తలపాగ చుట్టడం రాని వాడు తలవంకర అన్నట్లు.
పిల్లికి చెలగాటం ... ఎలుకకు ప్రాణసంకటం.
పిట్టకొంచెం కూత ఘనం.
అప్పుచేసి పప్పుకూడు.
ఇంటగెలచి రచ్చ గెలువు.
తిన్నయింటి వాసాలు లెక్కబెట్టినట్లు.
ఎలుకకు పిల్లి సాక్ష్యం.
అమ్మ పుట్టిల్లు మేనమామకెరుక.
కందకు లేని దురద కత్తిపీట కెందుకో?
కాకి పిల్ల కాకికి ముద్దు.
కుక్క కాటుకు చెప్పుదెబ్బ.
కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు.
అభ్యాసము కూసువిద్య.
ఇంటిదొంగని ఈశ్వరుడైనా పట్టలేడు.
ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి ఎగురునా?
ఏ ఎండకాగొడుగు పట్టడం!
వజ్రమును వజ్రముతోనే కోయవలెను.
కలిమి లేములు కావడికుండలు.
ఒక ఒరలో రెండు కత్తులు ఇమడవు.
పెద్దల మాట పెరుగన్నపు మూట.
గతిలేనమ్మకు గంజే పానకము.
రాజుల సొమ్ము రాళ్ళపాలు.

వచ్చే సంచికలో మరికొన్ని సామెతలతో మళ్ళీ కలుద్దాం. సెలవా మరి!